మందిరాలలో విగ్రహాల దగ్గర గంట కొడతారు కదా! ఆ దేవతలని నిద్రపుచ్చడానికి, లేపటానికి గంట మ్రోగిస్తారు. భోగ్ (నైవేద్యం) పెట్టేటప్పుడు కూడా గంట కొడతారు. మీరు కూడా గంట కొడతారు కదా! ఈరోజుల్లో పాట పెట్టటం ఫ్యాషన్ అయిపోయింది. పాటతో నిద్రపోతున్నారు, మరలా పాటతో లేస్తున్నారు అంటే విగ్రహంగా అయిపోయారు కదా! ఇక్కడి విషయాలే భక్తి మార్గంలో కాపీ చేసేసారు. ఇక్కడ కూడా 3-4 సార్లు భోగ్ (నైవేద్యం)పెడుతున్నారు. చైతన్య విగ్రహాలకు కూడా 4 గంటల నుండి భోగ్ చేయటం ప్రారంభిస్తున్నారు,అమృతవేళ నుండి భోగ్ చేయటం ప్రారంభిస్తున్నారు. చైనత్యరూపంలో భగవంతుడు పిల్లలకు సేవ చేస్తున్నారు. భగవంతుడు సేవ అందరూ చేస్తున్నారు, కానీ భగవంతుడు ఇక్కడ సేవ చేస్తున్నారు ఎవరికి? చైతన్య దేవతలైన మీకు సేవ చేస్తున్నారు. ఈ నిశ్చయం సదా సంతోషంలో ఊగేలా చేస్తుంది.అర్ధమైందా! ఈ జోన్‌లో అందరు ప్రియమైనవారు. ఎప్పుడు ఏ జోన్ వారు వచ్చినా అందరు ప్రియమైనవారే. ప్రియమైనవారే కానీ కేవలం బాబాకి ప్రియమైనవారిగా అవ్వండి. మాయకి ప్రియమైనవారిగా కాదు. మాయకి ప్రియమైనవారిగా అయితే చాలామందికి ప్రియంగా అవ్వాల్సి ఉంటుంది. అందరు భగవంతుడి దగ్గరకి భాగ్యవంతులుగా వచ్చారు.

సదా ప్రతి సంకల్పంలో నిశ్చయబుద్ధి విజయిరత్నాలకు, సదా భగవంతుడు మరియు భాగ్యం యొక్క స్మృతిస్వరూప ఆత్మలకు, సదా ఓటమిలో మరియు గెలుపులో విజయం అనుభవం చేసుకునే ఆత్మలకు, సదా తోడు అంటే సహయోగం ఇచ్చే మాస్టర్ సహయోగి దాత ఆత్మలకు, సదా స్వయాన్ని బాబా వెంట అనుభవం చేసుకునే శ్రేష్టాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## పురాతన ప్రపంచాన్ని మరియు పురాతన సంస్కారాలను మర్చిపోయే ఉపాయం .....27-11-85

సర్వశక్తివంతుడైన శివబాబా మాట్లాడుతున్నారు :-

బాప్‌దాదా నిశ్చయబుద్ధి పిల్లల నిశ్చయం యొక్క ప్రత్యక్ష జీవితం యొక్క స్వరూపాన్ని చూస్తున్నారు. నిశ్చయబుద్ధి యొక్క విశేషతలు అందరు విన్నారు. ఈ విశేషతలతో సంపన్న నిశ్చయబుద్ధి విజయీరత్నాలు ఈ బ్రాహ్మణ జీవితంలో లేక పురుషోత్తమ సంగమయుగీ జీవితంలో సదా నిశ్చయం అనుసరించే ఆత్మిక నషాలో ఉంటారు. ఆత్మిక నషా అనేది నిశ్చయం యొక్క దర్పణ స్వరూపం. నిశ్చయమనేది కేవలం బుద్ధిలో స్మృతి వరకు కాదు కానీ ప్రతి అడుగులో ఆత్మిక నషా రూపంలో, కర్మ ద్వారా ప్రత్యక్ష స్వరూపంలో స్వయానికి కూడా అనుభవమౌతుంది మరియు ఇతరులకి కూడా అనుభవం అవుతుంది. ఎందుకంటే ఇది జ్ఞానం మరియు యోగం యొక్క జీవితం. వినటం, వినిపించటం వరకు కాదు, జీవితాన్ని తయారుచేసుకోవాలి. జీవితంలో స్మృతి అంటే సంకల్పం, మాట, కర్మ, సంబంధం అన్నీ వస్తాయి. నిశ్చయబుద్ధి అంటే నషాతో నిండిన జీవితం. ఇలా ఆత్మిక నషాతో ఉండే ఆత్మ యొక్క ప్రతి సంకల్పం సదా నషాతో సంపన్నంగా ఉంటుంది. సంకల్పం, మాట, కర్మ మూడింటి ద్వారా నిశ్చయం యొక్క నషా అనుభవం అవుతుంది.

Created by Universal Document Converter

ఏవిధమైన నషాయో ఆవిధమైన సంతోషం యొక్క మెరుపు ముఖం ద్వారా, నడవడిక ద్వారా ప్రత్యక్షం అవుతుంది. నిశ్చయం ఆధారంగా నషా మరియు నషా ఆధారంగా సంతోషం ఉంటుంది. నషా అనేది ఎన్ని రకాలుగా ఉంటుంది, దీని విస్తారం చాలా పెద్దది. కానీ సారరూపంలో ఒక నషా - అశరీరీ ఆత్మిక స్వరూపం యొక్క నషా ఉండాలి. దీని విస్తారం తెలుసు కదా? అందరూ ఆత్మలే కానీ నేను ఏవిధమైన ఆత్మను? ఈ స్మృతిలో ఉన్నప్పుడే ఆత్మిక నషా అనుభవం అవుతుంది. దీని విస్తారం గురించి పరస్పరం ఆలోచించి పాయింట్స్ తీయండి లేదా స్వయం మననం చేయండి.

రెండవ నషా యొక్క విశేష రూపం - సంగమయుగం యొక్క అలౌకిక జీవితం. ఈ జీవితం ఏవిధమైన జీవితం? దీని విస్తారం గురించి కూడా ఆలోచించండి. కనుక 1.ఆత్మిక స్వరూపం యొక్క నషా 2. అలౌకిక జీవితం యొక్క నషా 3. ఫరిస్తా స్థితి యొక్క నషా ఫరిస్తా అని ఎవరిని అంటారు దీని విస్తారం గురించి కూడా ఆలోచించండి. 4. భవిష్యత్తు యొక్క నషా. ఈ నాలుగు రకాల అలౌకిక నషాలలో ఏ నషా జీవితంలో ఉన్నా స్వతహాగానే సంతోషంతో నాట్యం చేస్తారు. నిశ్చయం ఉంది కానీ సంతోషం లేదు అంటే కారణం ఏమిటి? నషా లేనట్లే. నషా సహజంగానే పాత ప్రపంచాన్ని మరియు పాత సంస్కారాన్ని మరిపింపచేస్తుంది. ఈ పురుషార్థీ జీవితంలో 1. పాత ప్రపంచం 2. పాత సంస్కారాలు ఈ రెండు ముఖ్యమైన విఘ్నాలు. ప్రపంచం అనగా దేహ సంబంధాలు మరియు దేహ పదార్థాలు రెండు వస్తాయి. వెనువెంట ప్రపంచం అంటే పాత సంస్కారాలు ఎక్కువగా విఘ్నరూపంగా అవుతాయి. ప్రపంచాన్ని మర్చిపోతున్నారు కానీ సంస్కారాలను మర్చిపోవటం లేదు. సంస్కారాలు పరివర్తన అవ్వటానికి సాధనం - ఈ నాలుగు నషాలలో ఏదో ఒక నషా సాకారరూపంలో ఉండాలి. కేవలం సంకల్ప స్వరూపంలో కాదు. సాకారంలో ఉండటం ద్వారా ఎప్పుడు విఘ్నరూపంగా అవ్వవు. ఇప్పటి వరకు సంస్కారాలు పరివర్తన కాకపోవడానికి కారణం ఇదే. ఈ నషాలను సంకల్పరూపంలో అంటే జ్ఞానరూపంలో బుద్ధి వరకే ధారణ చేశారు. అందువలన ఎప్పుడైనా ఈ పాత సంస్కారాలు ప్రత్యక్షం అయినప్పుడు నేను అన్నీ అర్థం చేసుకుంటున్నాను, మారాలి అని కూడా అంటున్నారు, అర్థం చేసుకుంటున్నారు, తెలివి కూడా ఉంది కానీ తెలివి ఉండటం కాదు, కర్మ అంటే జీవితం వరకు రావాలి. జీవితం ద్వారా పరివర్తన అనుభవంలోకి రావాలి. దీనినే సాకారస్వరూపంలోకి తీసుకురావటం అంటారు. ఇప్పుడు బుద్ధిలో పాయింట్స్ రూపంలో ఆలోచించటం మరియు వర్ణన చేయటం వరకు ఉన్నారు. కానీ ప్రతీ కర్మలో, సంపర్కంలో పరివర్తన కనిపించాలి. దీనినే సాకార రూపంలో అలౌకిక నషా అని అంటారు. ఇప్పుడు ప్రతి ఒక్క నషాని జీవితంలోకి తీసుకురండి. ఎవరైనా మీ మస్తకం వైపు చూడగానే మస్తకం ద్వారా ఆత్మిక నషా యొక్క వృత్తి అనుభవమవ్వాలి.వారు వర్ణన చేసినా, చేయకపోయినా కానీ వృత్తి, వాయుమండలం మరియు తరంగాలలో వ్యాపిస్తుంది. మీ వృత్తి ఇతరులకి కూడా సంతోషం యొక్క వాయుమండలాన్ని, సంతోషం యొక్క తరంగాలను అనుభవం చేయించాలి. దీనినే నషాలో స్థితులవ్వటం అంటారు.అలాగే దృష్టి ద్వారా, ముఖం యొక్క చిరునవ్వు ద్వారా, నోటి మాటల ద్వారా ఆత్మిక నషా సాకార రూపంలో అనుభవమవ్వాలి. అప్పుడే నషాలో ఉండే నిశ్చయబుద్ధి విజయీరత్నాలు అని అంటారు. దీనిలో గుప్తంగా ఉండకూడదు. కొంతమంది మేము గుప్తంగా ఉన్నాము అని చతురతతో చెప్తున్నారు. సూర్యుడిని ఎవరు దాచలేరు అని అంటారు


Created by Universal Document Converter

కదా! ఎన్ని మేఘాలు అడ్డు వచ్చినా సూర్యుడు తన ప్రకాశాన్ని వదలడు. సూర్యుడు తొలగిపోతాడా లేక మేఘాలు తొలగిపోతాయా? మేఘాలు వస్తాయి, తొలగిపోతాయి కానీ సూర్యుడు తన ప్రకాశ స్వరూపంలో స్థితులై ఉంటాడు. అలాగే ఆత్మిక నషాతో ఉండేవారి ఆత్మిక మెరుపు దాగదు. వారి ఆత్మిక నషా యొక్క మెరుపు ప్రత్యక్షరూపంలో తప్పకుండా అనుభవమౌతుంది. వారి తరంగాలు స్వతహాగానే ఇతరులను ఆకర్షితం చేస్తాయి. ఆత్మిక నషాలో ఉండేవారి తరంగాలు స్వయం పట్ల మరియు ఇతరుల పట్ల ఛత్రచ్ఛాయ రూపంగా పనిచేస్తాయి. కనుక ఇప్పుడు ఏమి చేయాలి? నషాని సాకారంలోకి తీసుకురండి. జ్ఞానం యొక్క లెక్కతో జ్ఞాన స్వరూపంగా అయిపోయారు కానీ జ్ఞానాన్ని జీవితంలోకి తీసుకురావటం ద్వారా జ్ఞాన స్వరూపంతో పాటు విజయీలుగా మరియు ఆశీర్వాదం పొందేవారిగా అనుభవం చేసుకుంటారు. విజయీ స్వరూపం మరియు ఆశీర్వాదాల స్వరూపం ఏమిటి? అనేది తర్వాత చెప్తాను.

ఈరోజు ఆత్మిక నషా యొక్క విషయం చెప్తున్నాను. అందరికీ నషా అనుభవమైందా? ఈ నాలుగు నషాలలో ఒక్కొక్క నషాని రకరకాల రూపాలలో ఉపయోగించండి. ఎంత ఈ నషాని జీవితంలో అనుభవం చేసుకుంటారో అంత చింత నుండి అతీతంగా నిశ్చింత చక్రవర్తులుగా అవుతారు. అందరు మిమ్మల్ని నిశ్చింత చక్రవర్తి రూపంలో చూస్తారు. ఇప్పుడు విస్తారం తీసి అభ్యాసంలోకి తీసుకురావాలి. ఎక్కడ సంతోషం ఉంటుందో అక్కడ మాయ యొక్క టక్కరితనం నడవదు. నిశ్చింత చక్రవర్తుల దగ్గరకి మాయ రాదు. వస్తుంది మరలా పారద్రోలుతున్నారు, మరలా వస్తుంది మరలా పారద్రోలుతున్నారు. అప్పుడప్పుడు దేహరూపంలో వస్తుంది, అప్పుడప్పుడు దేహసంబంధాల రూపంలో వస్తుంది. ఒక్కోసారి మహారథి ఏనుగుగా అయ్యి వస్తుంది, ఒక్కోసారి పిల్లిగా, ఒక్కోసారి ఎలుకగా వస్తుంది. అప్పుడప్పుడు ఎలుకను తరుముతున్నారు, అప్పుడప్పుడు పిల్లిని తరుముతున్నారు. వీటిని తరమటంలోనే సమయమంతా గడిచిపోతుంది. అందువలన సదా ఆత్మికనషాలో ఉండండి. మొదట స్వయాన్ని ప్రత్యక్షం చేయండి, అప్పుడే బాబా యొక్క ప్రత్యక్షత జరుగుతుంది. ఎందుకంటే మీ ద్వారానే బాబా ప్రత్యక్షం అవ్వాలి.

సదా స్వయం ద్వారా సర్వశక్తివంతుడిని ప్రత్యక్షం చేసేవారికి, సదా మీ సాకార జీవితం యొక్క దర్పణం ద్వారా ఆత్మిక నషా యొక్క విశేషత ప్రత్యక్షం చేసేవారికి, సదా నిశ్చింత చక్రవర్తిగా అయ్యి మాయకి వీడ్కోలు ఇచ్చేవారికి, సదా జ్ఞానాన్ని స్వరూపంలోకి తీసుకువచ్చేవారికి, ఈవిధంగా నిశ్చయబుద్ధి నషాలో ఉండేవారికి, సదా సంతోషం యొక్క ఊయలలో ఊగే ఆత్మలకు, ఈవిధమైన శ్రేష్టాత్మలకు, విశేషాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.


Created by Universal Document Converter